



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 29 జూన్ 2025 పేజీలు 8

రాణిగారితోటలో మనీ శ్రీనివాసుడి

# కాల్ మనీ దందా



- ఒక్కొక్కరిగా వెలుగులోకి వస్తున్న బాధితులు
- విజయవాడ వ్యాప్తంగా చిరు వ్యాపారులే టార్గెట్
- నూటికి పదిరూపాయల వడ్డీల వసూలు
- రోజుగిరిల పేరుతో అడ్డగోలుగా దోపిడీ
- శ్రీనివాసుడి వడ్డీలతో చితికిపోతున్న చిరు వ్యాపారులు
- తీసుకున్న వాటికి వడ్డీలు కట్టకుంటే ఇళ్ళపైన దాడులు...
- సీపీని కలిసేందుకు సిద్ధమవుతున్న బాధితులు

2 లో



## నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

నగరంలో రూ.165కోట్ల ఖర్చుతో ఒక కార్యాచరణ ప్రణాళికతో మురుగు నీటి వ్యవస్థ మెరుగు : మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో..

## సహకారం అందిస్తాను

ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో సురక్షా 360 ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



వివరాలు 7లో...



## గురుతర బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

వివరాలు 2లో

## పర్యావరణ హిత మార్గాలు.. నవ్య పరిశ్రమలకు సోపానాలు



ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 2



# నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

### నగరంలో రూ.165కోట్ల ఖర్చుతో ఒక కార్యాచరణ ప్రణాళికతో మురుగు నీటి వ్యవస్థ మెరుగు : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరంలో 165 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం నగరంలోని మునిసిపల్ కార్యాలయం పక్కనే 17వ డివిజన్లో 35.16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యాలయం పక్కనే ఉన్న రహదారి దాదాపు 10 డివిజన్లకు వెళ్లే అతి ముఖ్యమైన రహదారన్నారు. ఆ రహదారి గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆక్రమణలకు గురై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిందన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డలు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. రాజు సెంటర్ వద్ద భారీకేడ్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ బారికేడ్లను తొలగించామన్నారు. పురపాలక సంఘ కార్యాలయం పక్కన ఉన్న ఆక్రమణలను కూడా తొలగించామన్నారు. దీంతో వాటి కింద ఉన్న పెద్ద మురుగునీటి కాలువ బయటపడింది అన్నారు. మురుగునీటి కాలువల పైన ఆక్రమణలు ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు వర్షం కురిసిన బందరు రహదారులు మురుగునీటితో నిండి ఉంటుందనే అపోహను కల్పించామన్నారు. ఈ రహదారి 40 అడుగుల తో ఉందని రెండు వైపులా మురికినీటి కాలువలను కాంక్రీట్ తో నిర్మించి మంచి రహదారులు ఏర్పాటు చేసి మొక్కల పెంపకంతో ఆదర్శ వీధిగా తీర్చిదిద్దుతామన్నారు. మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఒకటిన్నర నెలలోగా మురుగునీటి కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారుఈ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న బడ్జెట్ అవసరమని ఆ బడ్జెట్ను మూడు నెలల్లో అయినప్పటికీ ఇంతవరకు పురపాలక సంఘంలో ఆమోదం పొందకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వ కాలంలో వెనక్కు వెళ్లిన కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం నిధులు 73 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం తిరిగి తెప్పించిందన్నారు. జెడ్పీ సెంటర్లో ఉన్న బడ్డీ కొట్టు ఆక్రమణలను తొలగించి ఆ ప్రాంతంలో 2.75 కోట్ల రూపాయల వ్యయంతో పచ్చదనం పెంపుదల చేస్తున్నామన్నారు. గత సంవత్సరం అక్టోబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నంలో పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నగరంలోని డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తాచెదారాలను తొలగించేందుకు 2.25 కోట్ల రూపాయల ఖర్చుతో కంపాక్టర్లను తెప్పించి గుంటూరుకు తరలిస్తున్నామన్నారు. వచ్చే అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి నాటికి ఆ డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛ ఆంధ్ర సుందరమైన పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు. మురుగునీటి వ్యవస్థను బాగుపరిచేందుకు రు.165 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఆ నిధులు రాగానే సుందరీకరణ పనులు చేపడతామన్నారు. ఓడరేవు రహదారి వెడల్పు పనులు కూడా చేపడతామన్నారు. ఇటీవల ఎక్కడ చూసినా మన బందరు మసుల బీచ్ ఉత్సవాల చర్చే జరుగుతోందని, త్వరలో నగరం పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు. ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి భూమి కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కోనేరు సెంటర్లో స్వాతంత్ర సమరయోధులు తోట నరసయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డివిజన్ కార్పొరేటర్ సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు కుంచే నాని, ఇలియాస్ భాష, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

# రాణిగారితోటలో మునీ శ్రీనివాసుడి కాల్ మనీ దందా

**ఒక్కొక్కరిగా వెలుగులోకి వస్తున్న బాధితులు**

**విజయవాడ వ్యాప్తంగా చిరు వ్యాపారులే టార్గెట్**

**నూటికి పదిరూపాయల వడ్డీల వసూలు**

**రోజుగిరిల పేరుతో అడ్డగోలుగా దోపిడీ**

**శ్రీనివాసుడి వడ్డీలతో చితికిపోతున్న చిరు వ్యాపారులు**

**తీసుకున్న వాటికి వడ్డీలు కట్టకుంటే ఇళ్ళపైన దాడులు...**

**సీపీని కలిసేందుకు సిద్ధమవుతున్న బాధితులు**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** కాల్ మనీ మళ్ళీ బెజవాడలో విస్తరిస్తుందా... చిరు వ్యాపారులే టార్గెట్ గా వడ్డీ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారు. తాజాగా రాణిగారితోటలో మునీ శ్రీనివాసుడి అరాచకాలు మళ్ళీ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అత్యధికంగా డబ్బులు ఆశచూపి వడ్డీలతో వేధింపులకు గురి చేస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆటో డ్రైవర్గా కెరియర్ను ప్రారంభించిన శ్రీనివాసుడు తాజాగా కోట్లకు పడగలెత్తాడంటే ఇతని వడ్డీ వ్యాపారం ఏ మేరకు పెరిగిందో అర్ధం చేసుకోవచ్చు. పోలీసులతో సైతం సత్సంబంధాలు కలిగి ఉన్నాడన్న ఆరోపణలతో శ్రీనివాసుడిపై ఫిర్యాదు చేసేందుకు సైతం బాధితులు దూరంగా ఉంటున్నారన్న గుసగుసలు వినబడుతున్నాయి.

రాణిగారితోటలో ఇతనొక ఆటో డ్రైవర్... చిరు వ్యాపారులే టార్గెట్ గా రోజుకు వెయ్యి రూపాయలిచ్చి అందులో 200 కట్ చేసుకొని సాయంత్రానికి వెయ్యి రూపాయలు వసూలు చేసేవాడు. ప్రస్తుతం విజయవాడ లోని ప్రముఖ మార్కెట్లే కాకుండా రోడ్లపైన వ్యాపారాలు చేసుకొనే వారికి సైతం రోజుగిరిలిచ్చి నలుగురు ఏజెంట్లతో కలెక్షన్ చేపించే రేంజ్కి ఎదిగాడంటే ఇతన వడ్డీ వ్యాపార సామ్రాజ్యం ఏ రేంజ్కు ఎదిగిందో అర్ధం చేసుకోవచ్చు. అంతేకాకుండా లక్షకు పదిరూపాయల వడ్డీ ఇచ్చి ప్రతి నెల పదివేలు వసూలు చేస్తున్నాడంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఇతని బాధితులు ఒక్కొక్కరిగా వెలుగులోకి వస్తున్నారు. తీసుకున్న డబ్బులు కన్నా కట్టిన వడ్డీలే ఎక్కువుగా ఉండడంతో తగ్గించమని ప్రాధేయపడినా అసభ్యపదజాలంతో ధూషించడం తన ఏజెంట్ల చేత కొట్టించడం వంటి అరాచకాలు చేస్తున్నాడంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలం కన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇతగాడి వడ్డీల సామ్రాజ్యం మరింత విస్తరించింది. రోడ్లపైన చిరు వ్యాపారులే కాకుండా బడాబాబులకు వడ్డీలకు ఇస్తూ పోలీసులకు మామోళ్ళు ఇస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఇతని బాధితులు పోలీసులను ఆశ్రయించినా ప్రయోజనం లేదనేది బాధితుల ఆరోపణ. అయితే శ్రీనివాసుడి చేష్టలతో విసుగెత్తిన బాధితులు సిపి ని కలిసేందుకు సిద్ధమయ్యారు. చూడాలి వడ్డీ వ్యాపారుల ఆటలు అరికడుతున్న పోలీసులు శ్రీనివాసుడి కాల్ మనీ దందా పై విచారణ జరిపి ఏ మేరకు చర్యలు తీసుకుంటారోనని...

తను చేసే కాల్మనీ వ్యాపారంతో పాటు లక్షల్లో చిట్టీలు వేస్తుంటాడు. చిట్టీలు పాడుకుని డబ్బులు ఇవ్వాల్సిన సమయానికి ఆ డబ్బులు ఇవ్వకుండా మీకు అధిక వడ్డీలు ఇప్పిస్తానంటూ మాయచేస్తూ.. ఆ డబ్బులును చేజిక్కించుకుని తన కాల్మనీ వ్యాపారంలో పెడుతుంటాడని కొందరు చెబుతున్నారు. ఎవరికి కూడా చిట్టి డబ్బులు వెల్లిన దాకలాలు లేవని, ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు తగిన సమాచారం మొత్తం తెలియజేస్తామంటున్నారు బాధితులు.. **ఆ వివరాలు తరువాయి సంచికలలో..**

# పర్యావరణ హిత మార్గాలు.. నవ్య పరిశ్రమలకు సోపానాలు



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 28, మేజర్ న్యూస్ : ప్రపంచానికి ప్లాస్టిక్ కాలుష్యం పెను సవాలుగా మారిన ప్రస్తుత పరిస్థితిలో ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీతో ముఖ్యంగా యువత, మహిళలు కొత్త పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా, పారిశ్రామికవేత్తలుగా ఎదగొచ్చని, ఈ విషయంపై సమన్వయ శాఖలు అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్లాస్టిక్ ఇయర్బడ్స్, క్యాండీ స్టిక్స్, పాలీస్టరిన్ (థర్మోకోల్) వస్తువులు వంటి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్కు ప్రత్నామ్నాయంగా ఉపయోగించే చెక్క స్పూన్లు, గుడ్డ సంచులు, కంపోస్టబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణానికి మేలుచేసే వివిధ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని.. వీటిని ఉత్పత్తి చేసే యూనిట్లను ఏర్పాటుచేసి తమతో పాటు పది మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే పర్యావరణ హిత ఉత్పత్తుల పరిశ్రమలను విజయవంతంగా నడుపుతున్నవారితోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడంతో పాటు ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కాలుష్యం లేని ఆహ్లాదకర వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు కానుకగా ఇచ్చే దిశగా పీసీబీ తీసుకుంటున్న చర్యలు, గాలిలో పీఎం10 సూక్ష్మ ధూళికణాల స్థాయిని విశ్లేషించేందుకు ఉపయోగించే ఆధునిక సాంకేతికత పరికరాలను కూడా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గురుతర బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.శనివారం ఉదయం కృష్ణా విశ్వ విద్యాలయంలో అకాడమీ బ్లాక్ లోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వ్యక్తిత్వ వికాసము, ప్రేరణ తరగతులను జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వినూత్నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో ఉన్న వనరులు గాని భూమి కానీ ఖనిజాలు గాని ఉంటే సరిపోదని సరైన ప్రజలు ఉండాలన్నారు. ఆ ప్రజలను మంచివారిగా తీర్చిదిద్దాలంటే ఒక ఉపాధ్యాయునికే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థుల జీవితాలను వారి తలరాతలను మార్చగలిగే శక్తి సామర్థ్యం ఒక్క టీచర్కే ఉంటుందన్నారు.హనుమంతుని శక్తి ఆయనకు తెలియదని ఆ శక్తిని తెలిసే విధంగా ఆయనను కార్యోన్ముఖులుగా చేసి ముందుకు సాగేలా ప్రేరణ చాలా ముఖ్యమన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా వారి శక్తి సామర్థ్యాలు తెలుసుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గాని ఉపాధ్యాయురాలు గాని తనకు అప్పగించిన సబ్జెక్టును ఎంతవరకు ప్రేమిస్తున్నారో ఆ సబ్జెక్టు కోసం ఎంత సమయం కేటాయిస్తున్నారో, పాఠాలు చెప్పేందుకు అవసరమైన నోట్స్ తయారు చేసుకున్నారా లేదా, ఆంగ్ల ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల వార్తాపత్రికలు చదువుతున్నారా లేదా,తెలుగు ఉపాధ్యాయులు కాంపోజిషన్స్ రాస్తున్నారా లేదా, గణిత ఉపాధ్యాయులు వేదిక గణితం, అబాకస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్ వంటి అంశాల్లో దృష్టి సారిస్తున్నారా లేదా ఒకసారి పరిశీలన చేసుకుని ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారి స్థాయికి తగ్గట్టుగా చదువు చెబుతున్నారా అనే విషయం పైన ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా జపాన్, ఇజ్రాయిల్ దేశాలు ప్రపంచ పటంలో ఎలా ఎదిగాయనే విషయం పైన సోదాహరణంగా వివరించారు.జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 82.32 శాతం ఫలితాలను సాధించిందని, 161 మంది విద్యార్థులు షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగు అంకెల లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా ఫలితాలు రావాలని, రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలని, ఇందుకోసం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకించి శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఒకటి నుండి 5వ తరగతిలో కనీసం 60 మంది విద్యార్థులు ఉంటే ఒక ప్రధానోపాధ్యాయులు, 5 మంది ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. ఆ ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టి నిర్ణీత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ లు ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, నండూరి సుబ్బారావు వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు.ఈ ప్రేరణ తరగతుల్లో విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కే రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఉష, ఉపవిద్యాధికారులు, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ నిర్లక్ష్యమే సింగయ్య మృతికి కారణం



**మాదిగ కులస్తుడైన సింగయ్య కుటుంబానికి వైయస్ జగన్ రెండు కోట్లు ఇవ్వాలి**

**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 18న రెంటపాళ్ళ గ్రామ పర్యటనకు వెళుతుండగా జనం తొక్కిసలాటలో, కారు కింద పడిన సింగయ్య విషయంలో వై ఎస్ జగన్ స్పందించి, ఆసుపత్రికి తీసుకుని వెళితే బ్రతికేవాడని, వైయస్ జగన్ నిర్లక్ష్యమే సింగయ్య మృతికి కారణమని పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విజయవాడ ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో, పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ఏపీ పోలీసులు వంద మందితో వెళ్ళమని ముందుగా చెప్పిన వైయస్ జగన్ వినకుండా కనీస జాగ్రత్తలు పాటించకుండా, కారు కింద పడి వ్యక్తి ని ఆసుపత్రిలో చేర్చకుండా రోడ్డు ప్రక్కన వదిలేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆ ర్యాలీ వల్ల మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఎన్నికల బెట్టింగ్లో ఓడిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డ అగ్రకులానికి చెందిన మీ అభిమాని కుటుంబాన్ని పరామర్శించడానికి ఊరేగింపుగా వెళ్లిన వైఎస్ జగన్, నిన్ను చూడటానికి వచ్చి నీపై పూలు చల్లే క్రమంలో దళితుడైన మీ అభిమాని కారు కింద పడి సింగయ్య చనిపోతే ఆ కుటుంబాన్ని ఇప్పటివరకు ఎందుకు పరామర్శించలేదని పేరుపోగు నిలదీశారు. పుష్ప సినిమా చూడటానికి ర్యాలీగా వెళ్లవద్దని, తెలంగాణ పోలీసులు హెచ్చరించిన, అల్లు అర్జున్ వినకుండా వెళ్ళడం వల్లే ఒక మహిళ, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిందని, ఆమె కుమారుడు ఇప్పటికీ అపస్మారక స్థితిలో ఉన్నాడని, ఆ కుటుంబానికి అల్లు అర్జున్ రెండు కోట్లు డబ్బులు ఇవ్వటం జరిగిందని, ఏపీలో సింగయ్య ప్రాణం ఖరీదు పదిలక్ష లేనా? అని వై ఎస్ జగన్ ను, పేరుపోగు ప్రశ్నించారు. అల్లు అర్జున్ తరహా లోనే వైయస్ జగన్,సింగయ్య కుటుంబానికి రెండు కోట్లు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పేరుపోగు డిమాండ్ చేశారు. డా సుధాకర్,సుబ్రహ్మణ్యం, సింగయ్య వంటి దళితుల శవాలతోనే పాలకులు ఎవరైనా రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి మానవత్వంతో సింగయ్య కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని పేరుపోగు కోరారు. ఈ సమావేశంలో ఎర్రంశెట్టి ప్రసాద్ రెల్లి, బేరి శెట్టి నీలా, సింగంపల్లి హనుమంతరావు, పెద్దాడి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# విన్ ఫాస్ట్ ప్రీమియం విద్యుత్ వాహనాల ప్రదర్శన

**విజయవాడ మేజర్ న్యూస్:** విన్ ఫాస్ట్ తమ ఎలక్ట్రిక్ కార్లను తొలిసారిగా ఈ ఏడాది ప్రారంభంలో భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పోలో ప్రదర్శించటం జరిగినది. అప్పటి నుంచి దేశంలోని 11 రాష్ట్రాలు, ప్రధాన నగరాలలోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో తమ విన్ ఫాస్ట్ ప్రీమియం విద్యుత్ కార్లు ఎస్ యు వి వీఎఫ్ -7, వీఎఫ్ -6 మోడల్స్ ప్రదర్శించుటకు ప్రణాలికలు రూపొందిస్తుంది. అందులో భాగంగా ఇంతకూ పూర్వం హైదరాబాద్, చెన్నై నగరాలలో ఈ విద్యుత్ కార్ల ప్రదర్శన నిర్వహించటం జరిగినది. అక్కడ లభించిన స్పందనతో ఇప్పుడు ప్రప్రథమంగా విజయవాడ నగరంలో పీవీపీ స్క్వేర్ మాల్‌లో జూన్ 28, 29 తేదీలలో విద్యుత్ కార్ల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భారతదేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) పర్యావరణను తీసుకు రావటానికి విన్ ఫాస్ట్ సంస్థ నిరంతరం కృషి చేస్తుంది. విన్ ఫాస్ట్ తమ విద్యుత్ వాహనాలను కీలక నగరాలలోని ప్రముఖ మాల్స్‌లో బహిరంగ ప్రదర్శన ఏర్పాటు చేయటం ద్వారా వీఎఫ్7, వీఎఫ్-6 వాహన శ్రేణి పట్ల సమగ్ర అవగాహన కలిగిస్తున్నాది. ఈ విద్యుత్ కార్లను ఆసక్తి కలవారు అతి సమీపంగా చూసి అందులోని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక విలువలు, ప్రీమియం లక్షణాలు గురించి స్వయంగా తెలుసుకునే అవకాశం కలిగుతుంది. నగరంలోని ఔత్సాహికులు పర్యావరణను పరిరక్షించు ఈ కార్లను స్వయంగా పరిశీలించి కాలుష్యరహిత భవిష్యత్తునకు తమ వంతు మద్దతు ఇవ్వటమే కాక చక్కని అనుభూతిని పొందుతారు. గత వారాంతంలో చెన్నై, హైదరాబాద్‌లలో విజయవంతమైన ప్రదర్శనలతో ఈ ప్రదర్శన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ఊపును కొనసాగిస్తూ, విన్‌ఫాస్ట్ ఇప్పుడు తన ఎలక్ట్రిక్ వాహనాలను వారాంతంలో (జూన్ 28, 29 తేదీలలో) విజయవాడలోని పివిపి స్క్వేర్ మాల్‌కు తీసుకువస్తోంది, నగరంలోని విద్యుత్ వాహనాల ఔత్సాహికులకు దాని వినూత్న ఆఫర్‌ల గురించి లోతైన అవగాహనను అందిస్తుంది. ఈ ప్రదర్శన విజయవాడలో పెరుగుతున్న విద్యుత్ వాహనాల ఔత్సాహికులు, పర్యావరణ అవగాహన ఉన్న వినియోగదారులను నిమగ్నం చేయడం, విన్‌ఫాస్ట్ యొక్క వినూత్న విద్యుత్ ఎస్ యు వి లతో ప్రత్యక్ష పరస్పర చర్యను అందించడం, నగరం యొక్క శుభ్రమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మొబిలిటీ పరిష్కారాల వైపు పరివర్తనకు మద్దతు ఇవ్వడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రదర్శన కార్యక్రమాలు ఈ క్రింది నగరాలు, ప్రదేశాలలో జరుగుతాయి విజయవాడ: పీవీపీ స్క్వేర్ మాల్విన్ ఫాస్ట్ పర్యావరణకు కట్టుబడి తమ బ్రాండ్ విద్యుత్ వాహనాలను రూపొందించి భారత మార్కెట్ లో ప్రవేశపెడుతున్నాది. తమిళనాడులో ఈవీ ప్లాంట్ నిర్మాణం, విస్తృతమైన డీలర్ షిప్ నెట్ వర్క్, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించుటకు అవసరమైన కీలక వ్యూహాలు దిశగా విన్ ఫాస్ట్ ముందుకు సాగుతున్నాది. ఇందుకోసం స్థానిక కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నది. ఈ కార్ల ప్రదర్శన సందర్భంగా విన్ ఫాస్ట్ ఆసియా ముఖ్య కార్యనిర్వహణాధి, కారి ఫామ్ సాన్ చౌ మాట్లాడుతూ " భారత్ మొబిలిటీ ఎక్స్ పోలో మాకు లభించిన సానుకూల స్పందన అనంతరం వీఎఫ్7, వీఎఫ్6 మోడల్స్ ను భారతీయ ఖాతాదారులకు అందించాలని ఉత్సాహంగా ఉన్నాము అన్నారు. వీఎఫ్7, వీఎఫ్6 మోడల్స్ ను ప్రముఖ మాల్స్ లో ప్రదర్శించటం వలన విద్యుత్ వాహన ఔత్సాహికులు ఈ వాహనాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందే అవకాశం కలుగుతుందని, భారతదేశంలో సుస్థిరమైన రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయటంలో విన్ ఫాస్ట్ మార్గదర్శిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రజలను మోసం చేసినందుకు ఇది మంచి ప్రభుత్వమా...



**పమిడిముక్కల జూన్ 28 మేజర్ న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం అని, అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలమైన సందర్భంగా, తమ ప్రభుత్వం సంవత్సరకాలంలో ఎన్నో పథకాలు అమలు చేశామని జులై 2వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి ప్రజలకు చెప్తామని కూటమి ప్రభుత్వం ప్రకటన చేయడం చాలా విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ భుజంగ నాయక్ బాణావత్ విమర్శించారు. సంవత్సర కాలంలో తాను ఇచ్చిన వాగ్దానాలు వాగ్దానాలు ఏవి నెరవేర్చకుండా ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని మాది మంచి ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుందో వాళ్లకే తెలియాలని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా 150కి పైగా వాగ్దానాలు చేసి, తాము అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ అమలు చేస్తామన్న కూటమి ప్రభుత్వం ప్రజలను దగా చేయడంలో తమకు తామే సాటి అని నిరూపించుకున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీ ఇచ్చారని, ఇంతవరకు అతీగతి లేదని పేర్కొంటూ సంవత్సర కాలంగా మహిళలను మోసం చేశారన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ప్రతి ఇంటికి ఇస్తానని చెప్పి, రాష్ట్రంలో ఒక కోటి 80 లక్షల కార్డులుంటే అందులో తెల్ల కార్డుల సంఖ్య కోటి 50 లక్షలు అయితే మీరు కేటాయించిన బడ్జెట్ 700 కోట్లు అయితే ఈ బడ్జెట్లో లబ్ది పొందే లబ్ధిదారులు 80 లక్షలు ఉంటే, 70 లక్షల మందిని మొదటి సంవత్సరం మోసం చేశారని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 48 సంవత్సరంల వరకు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, సంవత్సరంనకు 18 వేల రూపాయలు ఇస్తామన్న ప్రభుత్వం, సంవత్సర కాలంగా రాష్ట్రంలోని కోట్లాదిమందిని మోసం చేశారన్నారు. ఉద్యోగం దొరికే వరకు ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి చెల్లిస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం, సంవత్సర కాలంలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా నిరుద్యోగ భృతిని ఇవ్వకుండా, లక్షలాదిమంది నిరుద్యోగుల్ని మోసం చేసిందన్నారు. తల్లికి వందనం పేరుతో, ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే వారు ఉంటే అంతమందికి 15 వేల రూపాయలు చొప్పున ఇస్తామన్న ప్రభుత్వం, గత సంవత్సరం జూన్ లో అధికారంలోకి వచ్చి, అప్పుడు విద్యార్థులకు చెల్లించవలసిన తల్లికి వందనం బ్యాంకుల్లో వేయకపోగా, రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తర్వాత, ఒక సంవత్సరం ఎగ్గొట్టి, అర్హులైన విద్యార్థులు 87 లక్షలు ఉంటే, 67 లక్షల మందికి మాత్రమే తల్లి కి వందనం వేశామని ప్రభుత్వం చెప్పటం, 20 లక్షల మంది విద్యార్థులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ప్రతి ఏటా రైతుకు 20వేల రూపాయలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం, మొదటి సంవత్సరం ఎగ్గొట్టి, రెండవ సంవత్సర ప్రారంభంలో వ్యవసాయ పనులు ప్రారంభమైన తర్వాత, లక్షలాది మంది రైతులను దగా చేసిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే చెల్లిందకున్నారు.

ఇలా చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడంత తప్పులున్న మోసపూరిత దగా ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని విమర్శించారు. ప్రజల్ని ఇలా మోసం చేసినందుకే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు సంతోష పడాలా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చవలసిందిగా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రతిభావంతురాలికి రావెళ్ల ట్రస్ట్ ప్రోత్సాహం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థినికి రావెళ్ల కృష్ణసేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ ప్రోత్సాహక సహాయాన్ని అందించారు. చల్లపల్లికి చెందిన బైక్ మెకానిక్ భాషా కుమార్తె సయ్యద్ సనా ఫాతిమా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి 571 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్లో ఫ్రీ సీటును సాధించింది. పేద కుటుంబం కావటంతో ప్రతిభావంతురాలికి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రావెళ్ల ట్రస్ట్ ద్వారా ఉదయ్కుమార్ సైకిల్ను, పుస్తకాలను వితరణగా అందచేయగా, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని కుమారుడు సన్నీ యూనిఫాంను అందచేశారు. ఉన్నత చదువుల్లోనూ మరింతగా రాణించాలని విద్యార్థినిని అభినందించారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాతమాజేరులో ఇటీవల ఆకస్మిక మృతిచెందిన టీడీపీ కార్యకర్త రాజులపాటి సోమయ్య కుటుంబ సభ్యులను నియోజకవర్గ టీడీపీ నాయకులు, ఎన్నారై బొబ్బా గోవర్ధన్, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులు టీడీపీ నేతలతో కలిసి శనివారం సాయంత్రం పరామర్శించారు. నిరుపేద కుటుంబం కావటం, కుటుంబం కష్టాల్లో ఉండటంతో తనవంతు సాయంగా బొబ్బా గోవర్ధన్ రూ. 25వేల నగదు సాయాన్ని మృతుని భార్య సీతారావమ్మ, కుమార్తె ధనలక్ష్మిలకు అందచేశారు. గ్రామానికి చెందిన కమ్మెల ప్రభాకరరావుకు ప్రమాదం జరిగి కాలును తీసివేయగా పరామర్శించి బ్యాటరీతో నడిచే వీల్చైరను అందచేస్తానని భరోసాఇచ్చారు. టీడీపీ నాయకులు తుమ్మలగుంట గోపాలకృష్ణ కాలుకు దెబ్బతగలటంతో పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, కోడూరు, అవనిగడ్డ టీడీపీ నేతలు బండె శ్రీనివాసరావు, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, కోట సాయి, మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి రామారావు, చల్లపల్లి మండల నాయకులు పరుచూరి కమలాకరరావు, రావెళ్ల విజయ్కుమార్, రావెళ్ల ఉదయ్కుమార్, మాజేరు నేతలు బొర్రా అగ్గిరాముడు, ఆరేపల్లి శ్రీనివాసరావు, కమ్మిలి పెదబాబు, రామ్మోహన్. జనసేన నేత బండి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలి



**కోడూరు మేజర్ న్యూస్ :** యువత నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప సముద్ర తీరాన అటవీ శాఖ సహకారంతో గత 20 రోజుల నుండి పాలకాయతిప్ప ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. శనివారం హంసలదీవి- పాలకాయతిప్ప జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్లో హంసలదీవి టీమ్ విజేతగా నిలిచింది. రెండో బహుమతి రూ.పది వేలు, మూడో బహుమతి రూ.ఏడు వేలు అందచేశారు. విజేత జట్టుకు ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మొదటి బహుమతి రూ. 15 వేలు, రన్నర్ పాలకాయతిప్ప జట్టుకు సిహెచ్ బాలయ్య రూ.పది వేలు, మూడో స్థానం పొందిన సాలెంపాలెం జట్టుకు సిహెచ్.ఆంజనేయులు రూ.ఏడు వేలు అందచేశారు.

## మాకు వేతనాలు ఇప్పించండి

**కంచికచర్ల జూన్ 28 మేజర్ న్యూస్ :** ఆర్ డబ్ల్యూ ఎస్, సి పి డబ్ల్యూ ఎస్ నందిగామ సబ్ డివిజన్ కంచికచర్ల సెక్షన్ ఆఫీస్ పరిధిలో గల బత్తినపాడు స్కీమ్ లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు లేక అలమటిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించక కాలయాపన చేస్తుండటంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. దీంతో కార్మికులు సెక్షన్ ఆఫీస్ వద్ద శనివారం తమ నిరసన తెలియజేశారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి తమ సమస్యలను తెలియజేస్తూ మెమోరాండం అందజేశారు. మాకు వేతనాలు సకాలంలో ఇప్పించండి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జీ వీ నరసింహారావు,ప్రభు,రాజు, బోడియ్య,రామకృష్ణ,నాని,శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తోలకాలతో రోడ్లు మరింత ధ్వంసం






**నాగాయలంక జూన్ 28 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామం నుండి గుల్లలమోత సమీపమున డీఆర్డీఓకి వెళ్ళే రహదారిని ప్రొక్లెన్ ద్వారా రోడ్డు భాగములు తొలగించి ట్రాక్టర్ల ద్వారామట్టిని నింపుకొని రహదారులు ధ్వంసం చేయుచుంటిరి ఈ విషయము పైన అధికారులకు తెలిసిన తాత్కాలిక జరిమానాలు విధించి యదా విధిగా వదిలివేయుచుంటిరి మట్టి గల పొలం గట్ల పైన తాటి చెట్లను సైతం తలభాగం తొలిగించుచుంటిరి మరల యదా విధిగా తవ్వకాలు జరుగుచున్నవి నాగాయలంక మండలం నుండి టిప్పర్ల ప్రొక్లెన్ల యజమానులు సమిష్టిగా కలిసి నాగాయలంక పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి బుసక మట్టిని వాహనాలలో నింపుకొని సుదూర ప్రాంతాలలో ఉన్న గల క్వారీల యజమానులకు విక్రయించి అచ్చట నుండి ఇసుకను తీసుకొని నాగాయలంక గ్రామ సమీపంలో కృష్ణా నదిలో గల ఉప్పు నీటి ఇసుకను కొంతమేర తీసుకొని గుట్టలగా పోసి దానిని మరల ప్రొక్లెన్ ట్రాక్టర్లు ద్వారా ప్రజలకు విక్రయించుచున్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ము ద్వారా వ్యవసాయ కూలీలు సమిష్టిగా కలిసి వ్యవసాయ భూములలో పంట బోదులు తవ్వినను ఆ ప్రదేశంలోని ప్రొక్లెన్ ద్వారా పంటబోదులు బాగు చేసుకుంటున్నాము అని చెప్పి రోడ్లు గ్రామాలలో లింక్ రోడ్డు ప్రధాన కాలవల పక్కన ఉన్నమట్టిని అక్రమంగ విక్రయించుచున్నారు నాగాయలంక గ్రామంలో గల ఇసుక నిల్వలు మట్టి నిల్వలు బుసుక నిల్వలుచేసి విక్రయించు చున్నారు కృష్ణా నదిలో గల మంచినీటి వసతి ఉన్న ప్రాంతములోని ఇసుకను సొంత అవసరములకు ప్రభుత్వం వారు ఇచ్చుచున్నా ఎడ్ల బండి ద్వారా తోలుకుంటున్న అక్రమార్కులకు అడ్డుకొని సమస్యను త్వరలో పరిష్కరిస్తారని నాగాయలంక మండల ప్రజలు కోరుతున్నారు.

## 3 నెలల నుండి ఆగని తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్:** చింతకోళ్ల గుడి సంబరం సందర్భంగా అదనంగా తాగునీరు సరఫరా చేశారు. మండలంలోని చింత కోళ్ల గ్రామంలో మంచి నీటిని శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ సరఫరా చేస్తున్నారు. శనివారం తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా కోడూరు మండలం చింత కోళ్ల గ్రామానికి తాగునీరు అందచేశారు.

## జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం



**గుడ్లవల్లేరు జూన్ 28 మేజర్ న్యూస్:** జులై 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను గుడ్లవల్లేరు మండలంలో జయప్రదం చేద్దాం, అంగన్వాడీ లకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి,రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ గుడ్లవల్లేరు సెక్టార్ అంగలూరులో, కౌతవరం సెక్టార్ కౌతవరంలో,డోకిపర్రు సెక్టార్ డోకిపర్రులో ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గుడ్లవల్లేరు మండల అధ్యక్షురా లు మేకల జయలక్ష్మి మాట్లాడుతూ 22 వ సార్వత్రిక సమ్మెలో 20 కోట్ల మంది పాల్గొంటారని, గుడ్లవల్లేరు మండలంలో పంచాయితీ ఆఫీసు నుండి ఎమ్.ఆర్.ఓ ఆఫీసు వరకు అన్ని సంఘాలను కలుపుకొని ర్యాలీ నిర్వహి స్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చి వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జులై 9 గుడివాడ గుడ్లవల్లేరు బంద్‌కు పిలుపు ఇచ్చిన ప్రజాసంఘాల ఐక్యవే దికకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సెక్టార్ లీడర్ అమ్మాజీ, కౌతరం సెక్టార్ లీడర్ జి. విజయ లక్ష్మి, డోకిపర్రు సెక్టార్ లీడర్ వెంకటేశ్వరమ్మ, మౌనిక గ్రేస్, నాగరాజకుమారి, భవాని తదితర అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్, పంచాయితీ కార్మికుల సమ్మె నోటీసు



**గుడ్లవల్లేరు జూన్ 28 మేజర్ న్యూస్ :** జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు పంచాయితీ కార్మికులు పంచాయితీ అధికారులకు, గుడ్లవల్లేరు మండల మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు ఎంఇఓ జగన్మోహనరావుకు సమ్మె నోటీసు శనివారం ఇవ్వటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని, పంచాయితీ కార్మికులకు సంబంధించి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలని కనీస వేతనాలు అమలు చేయాలని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదని తదితర డిమాండ్ల సాధనకై జూలై 9 వ తారీఖున భారతదేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో గుడ్లవల్లేరులో ఉన్న అన్ని రంగాల కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ కృష్ణాజిల్లా కన్వీనర్ ధనశ్రీ, సిఐటియు ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, మధ్యాహ్న భోజనం పథకం నాయకురాలు రమాదేవి, సునీత, నదియా,పంచాయితీ కార్మికులు లక్ష్మీ,రమేష్ అరుణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కోసం తుది పిలుపు

**విజయవాడ మేజర్ న్యూస్:** ఇప్పుడు, సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో రోడ్‌షోల చివరి దశ ముగిసే సమయానికి, భారతదేశ యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను కార్యరూపంలో పెట్టేందుకు కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. జూన్ 30 అనేది సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి రోజు. ఇది 14–22 ఏళ్ల వయస్సు గల వారి కోసం నిర్వహించబడే జాతీయ ఆవిష్కరణ పోటీ. ఇది ఇప్పటికే దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని రేకెత్తించింది. 2025 ఏప్రిల్ 29న ప్రారంభించబడిన ఈ కార్యక్రమం భారతదేశం అంతటా విద్యార్థులకు డిజైన్ ఆలోచనా సాధనాలు, సామ్‌సంగ్, ఐఐటీ ఢిల్లీ నిపుణుల నుండి మార్గదర్శకత్వం, ఇన్వెస్టర్ల అనుసంధానం, ప్రోటోటైపింగ్ మద్దతు, రూ.1 కోటి గెలుచుకునే అవకాశంతో సాధికారతను అందిస్తుంది.

## మట్టి మాఫియాపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం

### 7 ట్రాక్టర్లు స్వాధీనం




**బంటుమిల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పెందుర్రు పంచాయతీ, మూలపర్రు పంచాయతీ రామల మోడీ గ్రామంలో అనధికార మట్టి తొలకాలు చేస్తున్న వారిపై ఆర్. డి.ఓ స్వాతి ఆదేశాలతో బంటుమిల్లి తహసీల్దార్ కాగిత పూర్ణా చంద్రరావు నేతృత్వంలో ఆర్.ఐ బత్తుల శివ శంకర్, రెవిన్యూ సిబ్బంది తో కలిసి కొరడా ఝులిపించారు. అనుమతులు లేకుండా మట్టి తొలకాలు చేస్తున్న 7 మట్టి ట్రాక్టర్లు సీజ్ చేసి ఒక్కో ట్రాక్టర్ కు రూ. 1500 జరిమానావేశారు. మొత్తం రూ.10500 రూపాయలు ఫైన్ విధించారు. తమ గ్రామంలో అనధికార మట్టి తొలకాలు జరుపుతూ, విపరీతమైన వేగంతో రై రై అంటు తిరుగుతున్నా మట్టి బళ్ళు అడ్డుకున్న రెవిన్యూ అధికారులను పలువురు అభినందించారు. యిదిలా ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో మట్టి ట్రాక్టర్ల ఫొటోలు, వీడియోలు తీస్తున్న మీడియా ప్రతినిధులు పై చేరుకుమిల్లికి చెందిన మట్టి దళారీ మీ సంగతి తెలుస్తా, నా మట్టి బళ్ళు మీరే పట్టిస్తున్నారు అనడం విశేషం.

## వ్యవసాయ, అనుబంధ సంస్థలతో సమావేశం




**జగ్గయ్యపేట, జూన్ 28, మేజర్ న్యూస్ :** గరికపాడులో వ్యవసాయ, అనుబంధ శాఖల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వరి, ప్రతి, మిరప, మొక్కజొన్న, అపరాలు, ఇతర పంటల యాజమాన్య పద్ధతులను, విత్తన శుద్ధి, నారుమళ్ళ యాజమాన్యం, కలుపు నివారణ, సేంద్రియ వ్యవసాయం, నీటి యాజమాన్యం వంటి అంశాలపై శాస్త్రవేత్తల సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. అచ్యుత రాజు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రత్నశ్రీ, డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

## చీటిల నిర్వాహకురాలి ఆగడాల నుంచి కాపాడండి..



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** అనధికార చిట్టీల వ్యాపారం చేస్తూ,అధిక డబ్బులు ఆశా చూపుతూ తీరా చీటీలు వేసాక లెక్కల్లో గోల్ మాల్ చేస్తూ తమను లక్షల్లో అప్పుల్లో ముంచి యిప్పుడు మొత్తం కట్టకపోతే మీ పిల్లల్ని చంపుతా అంటూ బాధితులను బండా బూతులు తిడుతూ కొడుతూ బెదిరింపులకు పాల్పడుతున్న చిట్టీల నిర్వాహకురాలి నుంచి తమ కుటుంబాన్ని, తమను కాపాడాలి అని కోరుతూ మచిలీపట్నం లోని రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ ఉమేన్ అధ్యక్షురాలు అమ్మిరెడ్డి రజిని పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం ఏలూరుపాడు గ్రామ పంచాయతీలో నివాసం ఉండే కుటుంబం ఆశ్రయించింది. వారి దగ్గర ఉన్న చీటిల నిర్వాహకురాలి అకృత్యాల ఆడియో, వీడియో ఆధారాలు అందించి తమకు న్యాయం చెయ్యాలని కోరారు. సదరు విషయం గురించి అమ్మిరెడ్డి రజిని మీడియాతో మాట్లాడుతూ బాధితుల పక్షాన శనివారం కాళ్ళ పోలీస్ స్టేషన్ కు వెళ్తామని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

## రేపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఘంటసాల పాలెంలోని చిన్న దళితవాడ లో గ్రామస్తులు ఏర్పాటుచేసిన 11 అడుగుల బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, రిటైర్డ్ ఐఆర్ఎస్, ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ ఉప్పులేటి దేవి శ్రీ ప్రసాద్ ప్రారంభిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్. సెక్రటేరియట్ లా డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు, ఏబిఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పంతగాని రమేష్, పాల్గొంటారని తెలిపారు. ఘంటసాల పాలెం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాన్ని సభా వేదిక ఏర్పాట్లను కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవ గోవర్ధన్, గ్రామ ప్రముఖులు దోనె వెంకటేశ్వరరావు, అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు గురుముచ్చు సురేష్ బాబు పరిశీలించారు. అలాగే కొడాలి సెంటర్ నుండి భారి బైక్ ర్యాలితో స్వాగతం పలుకుతూ, అనంతరం విగ్రహ ఆవిష్కరణ చేసి సభ ప్రారంభమవుతుందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉప్పులేటి సుదర్శనరావు, పల్లికొండ కొండలరావు, కంచర్ల వెంకటేశ్వరావు, వంపుగాని కోటేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, కంచర్ల వెంకట కృష్ణారావు, వంపుగాని వెంకటేశ్వరావు, గోరు ముచ్చు వెంకయ్య, యన్నం రాజేంద్ర, దగాని నాగరాజు, దోవా వెంకటేశ్వరావు, కూరపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పట్టణంలో టీడీపీ వార్డుల అధ్యక్ష కార్యవర్గ సభ్యుల నియామకం



పెడన, మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలు మేరకు త్వరలో సంస్థాగత ఎన్నికలు నేపథ్యంలో పట్టణంలో గల రెండు, మూడు వార్డుల అధ్యక్ష కార్యవర్గ సభ్యుల నియామకం పట్టణ ఎన్నికల పరిశీలకులు మురళి ఆధ్వర్యంలో జరిగిందని టిడిపి పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామల రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక విగ్నేశ్వర ప్రార్ధన మందిరంలో శుక్రవారం రాత్రి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ హాజరయ్యారు. అనంతరం శ్యామలయ్య మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల్ రావు సూచనల మేరకు అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఎన్నిక జరుగుతుందన్నారు. అనంతరం పరిశీల కలు సునీల్ మాట్లాడుతూ వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంతేగాక ప్రభుత్వ పథకాలను సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా వివరించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వైసిపి వైఫల్యాలను ఎండగట్టాలని ఆదేశించారు.రాబోయే ఎన్నికలకు పట్టణ పట్టణంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ఎన్నిక కాబడిన సభ్యులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమా నికి గుడివాడ నుండి రాష్ట్ర కళింగ సాధికార సమితి సభ్యులు దిలీప్, వీణం శ్రీనివాస్, జల్లూరి రాధా కృష్ణాగుప్త, కమ్మగంటి వెంకటేశ్వర రావు(బాబు), యర్రా రాజా, పరసా జితేంద్ర, ఖుర్షీద్ బేగం, పులి రవి, భూసం అగస్త్యయ్య, వెలిగట్ల ప్రసాద్, నూతన వార్డు అధ్యక్షులు పిచ్చుక విజయ్, నల్ల సాయిబాబు, కోశాధికారి సింగరాజు ప్రకాశరావు, కొలుకుల చిట్టు, యర్రా సుధాకర్, పెద్ద బాబు,బుజ్జి,పట్టిసపు పవన్ కళ్యాణ్,వీణం నాగేశ్వరరావు, బండారులంక ఉదయ్ కుమార్,ఆరేపల్లి,నాగేంద్రం వుమ్మిటి లింగేశ్వరరావు, జల్లూరి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## జులై 5న జాతీయ లోక్‌అదాలత్

**నందిగామ కోర్టు లో అవసరమైన ఏర్పాట్లు.....**

**జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు**



**నందిగామ, జూన్ 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవా ధికారసంస్థ ఆదేశాల మేరకు జులై 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి 16వ అదనపు న్యాయమూర్తి పి శ్రీనివాసరావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నందిగామ, కోర్టు జులై 5 లోక్‌అదాలత్ జరుగు తుందన్నారు. నందిగామ కోర్టు లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రాజీపడదగిన క్రిమినల్, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లెయిమ్లు, అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు.కక్షిదారులు తమ న్యాయ వాదులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంది గామ కోర్టు నుండి 16 వ అదనపు జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సివిల్ జడ్జ్ వి. సత్య లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## నేడు జరగబోయే షర్మిల పర్యటన విజయవంతం చేయండి



**పెడన, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్ర పర్యట నలో భాగంగా కృష్ణా జిల్లాకు నేడు విచ్చేయుచున్న నేపథ్యంలో పెడన పట్టణంలో బంటుమిల్లి రోడ్డు సెంటర్కు విచ్చేయుచున్న నేపథ్యంలో ఈ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ఓబిసి శాఖ అధ్యక్షులు సొంటి నాగరాజు కార్యకర్తలను కోరారు. ఈ మేరకు పట్టణంలో గల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో నేడు జరగబోయే జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుంది అన్నారు. వైఎస్ షర్మిల పర్యటించే మార్గంలో పెడన నియోజకవర్గం మీదుగా ప్రయాణించనున్నారని, ఈ నేపథ్యంలో పెడన లో వైఎస్ షర్మిల కి ఘనంగా స్వాగతించేందుకు భారీ ర్యాలీ చేపడతామన్నారు.ఈ ర్యాలీ పెడన నుంచి ప్రారంభమై మచిలీపట్నం సమావేశ స్థలానికి వరుసగా కొనసాగుతుంది అని చెబుతూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో ఆహార పొట్లాల పంపిణీ



**పెదపారుపూడి జూన్ 28 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా పుట్టినరోజు సందర్భంగా పెదపారుపూడి గ్రామం లో ఉన్న హ్యాపీ హోమ్ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కాగితం లక్ష్మనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షు డు పోలిశెట్టి సురేష్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షునిగా రమేష్ బాబు



**పెదపారుపూడి జూన్ 28 మేజర్ న్యూస్ :** పెదపా రుపూడి మండలం భూషణగుళ్ళ గ్రామానికి చెంది న అలా రమేష్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఆయ నకు ఉత్తర్వులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయ న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎ స్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలి పారు. అలాగే తనకు పదవి లభించేందుకు సహకరించిన పామర్రు నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి, జిల్లాలో బీసీల అభ్యున్న తికి, పార్టీ పట్టిష్టతకు కృషి చేస్తానని రమేష్ బాబు పేర్కొన్నారు.

## పవన్‌ను, బండిని విమర్శించే స్థాయి వైసీపీనేతలకు లేదు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేనా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృ ష్ణను విమర్శించే నైతిక హక్కు వైసిపి నాయకులకు లేదని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు అన్నారు. మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను ఊసరవెల్లి అంటూ, రామకృష్ణకు స్థాయి లేదంటూ వైసీపీ నాయకులు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ శాయన శివయ్య, గొల్లపాలెం జనసేన పార్టీ ఇంచార్జ్ గణేష్ రామారావు పోతేపల్లి జనసేన ఇన్చార్జ్ వేమూరి వెంకటేశ్వరావు బండి శివ తోట రాజేష్ కర్రి మహేష్, మహమ్మద్ బాషి, గంపల కృష్ణ, జన్ను నాగరాజు, తోట భాస్కర్, వడ్డీ చిరంజీవి, గణేష్, వైసాయి, కూనపురెడ్డి ప్రసాద్, వడ్డీ సాయి, మంత్రి పృద్వి, కొక్కులక్షణ,మహేశ్, సాయి గణేష్, బండి కరుణాకర్,దేవనూరి వీరబాబు,కోటి,చలమలశెట్టి రమేష్,తోట యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల, బాలికలకు నోట్ పుస్తకాల వితరణ



**గన్నవరం, జూన్ 28, మేజర్ న్యూస్ :** శ్రీ ముక్కామల జగదీశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దావాజీగూ డెంలో శనివారం పవర్ మేక్ ఫౌండేష న్ విజయవాడ వారి ఆధ్వర్యంలో బా ల బాలికలకు నోట్ పుస్తకాల వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు సజ్జ కిషోర్ బాబు, లక్ష్మీ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు సుమారుగా 3000 పుస్తకాలు గడిచిన మూడు సంవత్సరములుగా ఇచ్చుచున్నారు. వీరు ప్రతినిధులుగా సజ్జ మల్లికార్జునరావు దావాజీగూడెం పాఠశాలకు విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గన్నవరం శాసనసభ్యులు, ఏపీ ప్రభుత్వ విప్, యార్లగడ్డ వెంక ట్రావు విచ్చేసినారు. వారితో పాటుగా గ్రామ ప్రథమ పౌరుని బడుగు బాల మ్మ, గొంది నరేంద్ర, ఎస్ఎంసి చైర్మన్ సుకన్య, వాసిరెడ్డి శ్రీనివాసరావు, తుర్ల పాటి జవహర్లాల్ నెహ్రూ, మెట్లపల్లి రాంబాబు, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యా యులు నారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చందు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు సీపీఐ కార్యదర్శిగా శ్రీనివాసరావు



**మొవ్వ ( జూన్ 28) మేజర్ న్యూస్ :** పామర్రు నియోజ కవర్గ సిపిఐ సమితి కార్యద ర్శిగా చెరుకు శ్రీనివాసరావు (కూచిపూడి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా కోసూరు వెంకట అప్పారావు (కోసూరు) చందోలు నాగేశ్వరరావు ( కాజా శివారు కళాయిగుంట) కార్యవర్గ సభ్యులుగా బోరుకాటి నరసింహారాజు (కోసూరు) నందం వెంకటేశ్వరరావు (కాజా) కాకర్ల చంద్రశేఖర రావు (పెదముత్తేవి) లింగమనేని వెంకటేశ్వరరావు(పెదమము త్తేవి) కొండా నాగేశ్వరరావు (కూచి పూడి) జువ్వనపూడి రవి (భట్లపెనుమర్రు) మొవ్వ చంటి (భట్లపెనుమర్రు) ప్రత్యేక ఆహ్వానితులుగా కోదాటి నారాయణరావు (కాజా) పరుచూరి అజయ్ (పెదపూడి) గొట్టిపాటి నాగేశ్వరరావు (పెనుముత్స) లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన చెరుకు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన బాధ్యతను వమ్ము కాకుండా పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం కృషి చేస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

## తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధానిలో సత్కారం





**నందిగామ, జూన్ 28, మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధా నిలో ప్రవాస భారతీయులు, వారి తల్లి దండ్రుల సమక్షం లో ఘనంగా సత్కరించారు. విద్యావంతురాలు, ఘన రాజకీయ వార సత్వ విలువలో తెలుగుదేశం పార్టీ విప్ గా, ప్రజా సేవలో సాగుతున్న సౌమ్యను తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అభినందించారు. భాను మాగులూరి, సతీష్ చింతా, రంజిత్ కోమటి ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరచారు. ఆంధ్ర రాష్ట్ర ప్రగతి ఈనాడు దార్శనిక నాయకుడు చంద్రబాబు నాయుడి నాయకత్వంలో పనిచేస్తున్న తంగిరాల సౌమ్య లాంటి యువ ఎమ్మెల్యేలదే అని ప్రవాసుల తల్లి దండ్రులు తెలిపారు. వారి తండ్రి ప్రభాకరావుతో గల గత అనుభవాలను నందిగామ ఎన్నారైలు పంచుకున్నారు. సౌమ్య మాట్లాడు తూ ప్రవాసులు విజ్ఞానవంతులని రాష్ట్ర ప్రగతికి, యువత భవితకు ఇక్కడ మీరు, అక్కడ మేము కల్సి సమిష్టిగా ముందుకెళ్లాలని.. ముఖ్యంగా యువత సాంకేతిక రంగంలో అవకాశాలను అందిపుచ్చుకొని ప్రపంచ వేదికపై సత్తా చాటాలని.. సప్త సముద్రాలూ దాటి ఇంత మంది తెలుగు వారు తమ ఆత్మీయతను పంచుకోవటం సగౌరవంగా భావిస్తున్నానన్నారు.

## అన్ని గ్రామాలలో కమిటీలను పూర్తి చేయండి



**పెడన, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో కమిటీ లను వెంటనే పూర్తి చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ మేరకు నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామ రాజు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు, సంస్థా గత ఎన్నికల పరిశీలకులు గోపు సత్యనారాయణ, పరిశీలకులు గోకరకొండ సునీల్ లతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో ప్రతి గ్రామా నికి వెళ్లి గ్రామ,వార్డు కమిటీలను పార్టీ నాయకులు కార్యకర్తల ఆమోదంతో పూర్తి చేసి పార్టీ కేంద్రానికి పంపాలని అన్నారు. పార్టీ పరిశీలకులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలు ప్రకారం సంస్థగత విధి విధానాలను, మండల పరిశీలకులు అనుసరించవలసిన పద్ధ తులను వివ రించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొ డ్డు వేణుగో పాలరావు, గూడూరు మండల అధ్యక్షుడు పోతన స్వామి, మం డల అధ్యక్షు డు శలపాటి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, బంటుమిల్లి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు,కృత్తివెన్ను అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, పరిశీలకులు లింగాల మురళి,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం









**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చట్టాలపై అవగాహన కలిగి ఉండి, అవసరం మేరకు మాత్రమే వాటిని ఉపయోగించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గుట్టాల గోపి అన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్తంగా నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, 9వ అదనపు జిల్లా న్యామూర్తి ఎస్ సుజాత,10వ అదనపు జిల్లా న్యాయమూర్తి బాబు నాయక్, పోక్సో కోర్టు జిల్లా న్యాయమూర్తి జి వెంకటేశ్వర్లు, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ వి నాగేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వానికి న్యాయ వ్యవస్థలకు మధ్య జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) వారధిగా ఉండి పని చేస్తుందన్నారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉంచడం, సాంఘిక దురాచారాల పోరాటంపై ప్రజలకు అవగాహన కల్పించడం, పిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా దూరమైన వారిని గుర్తించి వారికి చేరువ చేసేలా చర్యలు తీసుకోవడంపై డిఎల్ఎస్ఏ విశేష కృషి చేస్తుందన్నారు. డిఎల్ఎస్ఏ ప్రజలకు న్యాయ సేవలను ఉచితంగా అందిస్తుందని, అయితే ఉచితంగా అందించే సేవల పట్ల చులకన భావన కలిగి ఉండొద్దని, మార్పు అవసరం అని చెబుతూ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు, అవగాహన కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చట్టాలు ఉన్నాయి కదా అని స్వార్థం కోసం దుర్వినియోగం చేయకూడదని, అవసరం మేరకు మాత్రమే వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. సాంఘిక దురాచారాలపై పోరాటానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిఎల్ఎస్ఏ అందిస్తున్న న్యాయ సేవలను ప్రజలకు అవగాహన కల్పించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కోర్టు కేసులకు సంబంధించి, న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని పేద ప్రజలు డిఎల్ఎస్ఏ ను సంప్రదిస్తే న్యాయవాదిని ఏర్పాటు చేసి ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. లోక్ అదాలత్ కోర్టు ద్వారా ఎటువంటి కేసులనైనా సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని, ఇరువురు రాజీ పడే అవకాశం కల్పిస్తుందన్నారు. కక్షిదారులు రాజీ పడటం ద్వారా వారి డబ్బు, సమయం ఆదా చేసుకోవడమే కాకుండా వారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. డిఎల్ఎస్ఏ సాంఘిక దురాచారాలపై అవగాహన కల్పించడంలో విశేష సేవలను అందిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా, బాల్య వివాహాల నిషేధం, పిల్లల హక్కులను సంరక్షించడం తదితర అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సమాజంలోని నేరాలు-ఘోరాలు వెనుక మాదకద్రవ్యాల ప్రభావం వల్లేనని, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు తమ పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నిత్యం సెల్ ఫోన్లలో సమయం గడపడం తగ్గించి వారి పిల్లలతో గడిపేందుకు సమయం కేటాయించాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉండి న్యాయ సహాయం అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని, దీనిపై అవగాహన కలిగి డిఎల్ఎస్ఏ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలోని యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను దుర్భలం చేసుకోవద్దని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం అయినా టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో,జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పిల్లల కోసం 2024లో ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు, అందిస్తున్న న్యాయ సేవలపై అదనపు న్యాయమూర్తి యుగంధర్, అదేవిధంగా సమాజంలో మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే అనర్థాలు, వాటి నియంత్రణకు డిఎల్ఎస్ఏ తీసుకుంటున్న చర్యలను ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కేవీఎల్ హిమబిందు, న్యాయ సహాయ రక్షణ మండలి వ్యవస్థ (లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం) ద్వారా జైల్లో ఉన్న నిస్సహాయులకు అందించే సేవలను వివరించారు. దివ్యాంగులకు ఉపయోగపడే వినికిడి పరికరాలు, ప్రత్యేక కుర్చీలు, వాకింగ్ స్టిక్స్ తదితర ఉపకరణలు అతిథులు లబ్ధిదారులకు అందజేశారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వివరిస్తూ సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాల విద్యార్థుల నాటిక ప్రదర్శన ఆహుతులను ఆలోచింపచేసింది. అదేవిధంగా గుడివాడకు చెందిన కళాజాతర వై వీరయ్య బృందం, సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థను వ్యతిరేకిద్దాం అన్నా.. అంటూ తమ గీతాలతో చైతన్యం కలిగించారు.ఆకట్టుకున్న స్టాళ్లు.ఈ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తదితరులతో కలిసి సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న న్యాయ సేవలు, కృష్ణా జిల్లా పోలీస్ విభాగం వారి మహిళలు చిన్నారులపై నేరాల నియంత్రణకై అవగాహన ప్రదర్శన, అదేవిధంగా సైబర్ నేరాలకు సంబంధించిన డిజిటల్ అరెస్ట్ పై అవగాహన, ఏపీఎస్ఆర్టీసీ ప్రజలకు అందిస్తున్న సేవలు, పట్టణ పేదరిక నిర్మూలన, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన కలంకారి వస్త్రాలు, రోల్డు గోల్డ్ నగలు, వైరు బుట్టలు, కళాకృతులు, తేనె ఉత్పత్తులు, హెర్బల్ ఉత్పత్తులు, మైనారిటీ విద్యార్థులు, ముస్లిం కమ్యూనిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరిస్తూ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ స్టాల్, జాతీయ కీటక జనిత వ్యాధులు, అతిసార వ్యాధి నియంత్రణ, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వివిధ ఉపకరణలు, అగ్నిమాపక సేవల శాఖ వారి అవగాహన ప్రదర్శన, సమగ్ర శిక్ష వారి ప్రత్యేక అవసరాలుగల పిల్లల దివ్యాంగులు కొరకు అందిస్తున్న వివిధ సౌకర్యాలు, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం వారి అంగన్వాడి ప్రీ స్కూల్ ప్రదర్శనను అతిధులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు,బీసీ వెల్ఫేర్ అధికారి జీ రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, ఏపీఎస్ ఆర్టీసీ ప్రజా రవాణాధికారి వెంకటేశ్వర్లు, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మైత్రి ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం

## 629 సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు మనల్ని పొందిన మైత్రి ఫౌండేషన్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మూడ వ వార్షికోత్సవం శనివారం మచిలీపట్నంలో షార్కి గర్ల్స్ హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాలలో 629 సేవా కార్యక్రమాలు నిర్వహించి మైత్రి ఫౌండేషన్ ప్రజలు మనల్ని పొందిన సేవా సంస్థగా గుర్తింపు పొందిందని మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ. ఆర్. కే. వరప్రసాద్ అన్నారు. గత మూడు సంవత్సరాలలో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్ర మాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు బట్టలు ఇచ్చే కార్యక్రమాలు, అనారోగ్యం గా ఉన్న వారికి ఆర్థిక సహాయాలు వంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ కార్యదర్శి డి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లా డుతూ మానవ సేవే మాధవసేవ" అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మైత్రి ఫౌండేషన్ సేవలని అన్నారు. గత ఏడాది వరదల సమయంలో తోట్లవల్లూరు విజయవాడలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయం అని అన్నారు. తల్లి తండ్రి లేని పిల్లలకు చదువు అందించడంలో మైత్రి ఫౌండేషన్ సహకారం మరో లేనిదని అన్నారు. స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఉత్తమ సేవా సంస్థగా మైత్రి ఫౌండేషన్ సేవలు అందించిందని ప్రతి విద్యార్థిలో లీడర్ షిప్ లక్షణాలు విద్యార్థుల దశ నుండే పెంచుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేదవారి సహాయ సహకారాల కోసం ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ మూడు సంవత్సరాలలో 629 కార్యక్రమాలు చేయటం ఇతర స్వచ్ఛమైన సంస్థలకు ఆదర్శప్రాయం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్తోమతబట్టి సమాజంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, సహాయం అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని అన్నారు.



పొతేపల్లి మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ సభ్యులు విశాలమైన హృదయంతో అపాత్ర దానం కాకుండా అర్హులైన వారిని ఎంచుకుని సహాయం అందించడం వలన అనేకమంది విద్యార్థులు చదువుకోవటం జరిగిందని తెలియజేశారు.మైత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల నిమిత్తం స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ 25 వేల రూపాయలు, మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జునరావు 20 వేల రూపాయలను అందజేశారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ రాబోయే క్రిస్మస్ పండుగకు 15 వేల రూపాయలతో విద్యార్థులకు నూతన వస్త్రాలు అందిస్తానని ప్రకటించారు.మైత్రి ఫౌండేషన్ తరపున మచిలీపట్నంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూలు ఫస్ట్ వచ్చిన 12 మంది విద్యార్థులకు 2,500 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ అందించి సన్మానించారు. 60 వేల రూపాయలు ఖరీదు చేసే నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కే వరప్రసాద్, కార్యదర్శి డి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి దీప్తి అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ సుధాకర్, ఇతర మైత్రి ఫౌండేషన్ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# పేద విద్యార్థులకు పి.ఆర్.కె. ఫౌండేషన్ చేయూత



**గన్నవరం, జూన్ 28, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్ర బాబు పీ4 ఆదర్శంగా సేవా కార్యక్రమం నిర్వహించిన పారా రామకృష్ణ.. గన్నవరం, విద్యార్థు లకు అండగా నిలిచేందుకు పి.ఆర్.కె. ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ గన్నవరం నియోజకవర్గంలో ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4' (పీపుల్, ప్రాఫిట్, ప్లానెట్, పార్టనర్షిప్) ఆదర్శంగా, యువ నాయకులు లోకేష్ ఆలోచనతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పారా రామకృష్ణ ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం నాడు పి ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామంలో దళితవాడలో పేద, మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పి ఆర్ కే ఫౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ సౌత్ ఆఫ్రికా దేశ అధ్యక్షుడు పారా రామకృష్ణ చేతుల మీదగా సుమారు 60 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కాలేజీ బ్యాగ్ బుక్స్ తదితర కాలేజీ సామాగ్రిని కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు లు పాల్గొని పేద విద్యార్థులు చదువు ద్వారానే దారిద్ర్య విముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి నిడమర్తి సౌజన్య, నాగేశ్వరావు ఆకాంక్షించారు. అనంతరం పారా రామకృష్ణ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుంచి నేను వచ్చానని కష్టపడి చదువుకోవడం ద్వారా ఈ స్థాయికి చేరుకున్నానని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. శేషు కుమార్, బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, కొడాలి జోసప్, దేవరపల్లి రాబర్ట్ జాన్సన్, పూలపాక ఏసురత్నం, వల్లూరి చక్రవర్తి, యమ్ యాన్ చౌదరి, నిర్వాహకులు దేవరపల్లి ఏసుబాబు, మల్లీశ్వరి, లావణ్య,పీ.డీ ధనియాల నాగరాజు, చిన్నారి, విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# “అమ్మ” మార్గదర్శనంతో బంగారు కుటుంబాలకు బాటలు వేయండి

## పీ4 కార్యక్రమం లో “అమ్మ “అడుగులు కలపాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 28, మేజర్ న్యూస్ :** సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించిన ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ).. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ప్రతినిధులు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్య అభ్యసించేందుకు అసోసియేషన్ కృషిచేస్తోందని.. ఏటా దాదాపు 450 మందికి రూ. 18 లక్షల ఉపకారవేతనాలు అందిస్తున్నట్లు వివరించారు. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను దత్తత తీసుకొని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు వంటివాటిని అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ నగరంలో ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అమ్మ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు



భాగస్వామ్యం) విధానాన్ని తీసుకొచ్చిందని.. పేదలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు ఆయా కుటుంబాలకు సరైన మార్గనిర్దేశనం అవసరమని పేర్కొన్నారు. అమ్మ అసోసియేషన్‌తో పాటు సభ్యులు బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా వ్యవహరించేందుకు ముందుకు రావాలని కోరారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అమ్మ అసోసియేషన్ చేయి కలపాలని, పేదరిక నిర్మూలనకు చేయూతనివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు, కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ప్రస్తుత ప్రెసిడెంట్ గారపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు

## ఎంపీ కేశినేని (చిన్ని)



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా సెల్ పోన్ చూడటం వల్ల పిల్లలకు కంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, ఆ విషయం తల్లిదండ్రులు గ్రహించి కంటి పరీక్షలు చేయించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం మహంతి పురం కె.బి.ఎన్ కాలేజీ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ఆప్టికల్స్ షాప్ ను శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కి బాలాజీ ఆప్టికల్స్ యజమాని, ఐటిడిపి నాయకుడు వీర్ల వాసుతో పాటు స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి యనగాల నూకాలమ్మనూకలమ్మ, జాల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు రాళ్లపల్లి మాధవ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, తెలుగు దేశం నాయకులు దాడి మురళీ, కాళ్ల ఈశ్వరరావు, కొంపల్లి శ్రీనువాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ క్వార్టర్స్ పరిశీలించిన ఎంపీ, సీపీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల పోలీస్ క్వార్టర్స్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలిసి శనివారం పరిశీలించారు. శిధిలావస్థలో వున్న పోలీస్ క్వార్టర్స్ ను కూల్చివేసి వాహనాల పార్కింగ్ కి ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టాలని పోలీస్ కమిషనర్‌కు ఎంపీ సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్ పోలీస్ క్వార్టర్స్ తిరిగి భవనాల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. సి.పి గుణ్ణం రామకృష్ణ, ఎ.సి.పి దుర్గా రావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శి ఎమ్.ఎస్.బేగ్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం

## ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు గుణదలలోని హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్‌లో అధునాతన “పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ, కంప్యూటెడ్ టోమోగ్రఫీ స్కానింగ్ మెషిన్” (సీమెన్స్ బయోగ్రాఫ్ పెట్– సిటీ స్కాన్) యంత్రాన్ని ఎమ్మెల్యే బోండా ఉమామహశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని అందిపుచ్చుకొని క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే అత్యాధునిక సీమెన్స్ బయోగ్రాఫ్ పెట్– సిటీ స్కాన్ యంత్రాన్ని హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. పేదలకు సైతం అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతోనే గత 15ఏళ్ళుగా హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ సమాజ సేవలో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొంటూ ఆసుపత్రి సేవలను ప్రశంసించారు. సామాజిక బాధ్యతగా సేవాధృక్పదంతో సేవలందించే గోపీచంద్ లాంటి వైద్యులు మరింతమంది ముందుకు రావాలని కోరారు. క్యాన్సర్ వ్యాధి తొలి దశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 140 రకాల వ్యాధులకు ఉచితంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్ హాస్పిటల్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ, ఈ అధునాతనన పెట్ స్కాన్ యంత్రం ద్వారా క్యాన్సర్ కణాలు, కణితులు శరీరంలో ఎక్కడున్నా సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. తద్వారా వ్యాధిని మొదటి దశలోనే పసిగట్టి జబ్బుని అతి సులభంగా నియంత్రించవచ్చని, చికిత్స మధ్యలో జబ్బు తగ్గిందో లేదో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొంది క్యాన్సర్ మహమ్మారి నుండి బయటపడిన పలువురికి ఆసుపత్రి తరపున ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. హాస్పిటల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యువకిశోర్ తెర్లి మాట్లాడుతూ, హెచ్.సి.జి. క్యాన్సర్ హాస్పిటల్‌లో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల చికిత్సలను ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద వైద్య సేవలు, అన్ని రకాల కాష్ లెస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లితో ఎంపీ కేశినేని చిన్ని భేటీ

### క్రీడాభివృద్ధి లక్ష్యంగా మంత్రి -ఎంపీ భేటీ



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిను విజయవాడ లోని క్యాంప్ కార్యాలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్‌ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి శాలువాతో సత్కరించి విజయవాడ కనకదుర్గమ్మ చిత్ర పటాన్ని బహుకరించారు. అనంతరం ఇరువూరు రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు మెరుగైన క్రీడా అవకాశాల కల్పనపై చర్చించుకున్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ), ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (యస్ఏఏపీ) కార్యకలాపాల సమన్వయంపై విస్తృతంగా చర్చ జరిపారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు గల అవకాశాలపై ఇద్దరు నేతలు సమాలోచించారు

## కంచలమ్మ తల్లికి నేడు వరద పాశం





**కంచికచర్ల జూన్ 28 మేజర్ న్యూస్ :** స్థానిక చెరువు కట్టపై వెలసిన కంచలమ్మ తల్లికి 29వ తేదీ ఆదివారం వరద పాశం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం మధ్యాహ్నం వరద పాశం పోయనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, భక్తులు హాజరుకానున్నారు. ఎన్నో ఏళ్లుగా, ఆనవాయితీగా వస్తున్న కంచలమ్మ తల్లికి వరదపాశం కార్యక్రమం ఈ సంవత్సరం కూడా వర్షాలు సుభిక్షంగా కురవాలని తలంపుతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి రైతులు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి వరద పాశం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సంబంధిత కమిటీ వారు కోరారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహణ



**పెదపారుపూడి జూన్ 28 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపిడిఓ జె.విమాదేవి మండల స్థాయి అధికారులను, ప్రజా ప్రతినిధులను పరిచయం చేసుకున్నారు. ఎంపిపి సురేష్ ఎంపీటిసి సభ్యులు, గ్రామ సర్పంచులను ఎంపీడీవో కు పరిచయం చేశారు. అనంతరం వివిధ శాఖల పనితీరుపై ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

18 వసంతాల ‘సూర్య’ మహాయజ్ఞంలో ‘సూర్య’ అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన ‘సూర్య’ కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999